తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

### ఆరోగ్యకరమైన జీవనశైలికి

# యోగానే మార్గం

### కలెక్టర్ వెంకటేశ్వర్

### ఎస్వీయూ స్టేడియంలో ఘనంగా యోగాంధ్ర



తిరుపతి విద్య జూన్ 21 ప్రభాత వార్త

ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగానే ఏకైక మార్గమని, మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల ఏర్పడుతున్న శారీరక, మానసిక సమస్యల నుంచి బయటపడాలంటే యోగాభ్యాసం తప్పనిసరి అని తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తారకరామారావు స్టేడియంలో జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, ఎస్వీ, యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్లు ప్రొఫెసర్ నరసింగరావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, డీఆర్వో జి. నరసింహులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది మూడు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించినట్లు గుర్తుచేశారు. నేటి జీవనశైలిలో చిన్న వయసులోనే గుండె, కిడ్నీ సంబంధిత సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం గంటసేపు యోగా సాధన చేయాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని, కుటుంబ సభ్యులు, స్నేహితులను కూడా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. గత రెండు వారాలుగా జిల్లాలోని షార్, శ్రీకాళహస్తి ఆలయం, చంద్రగిరి కోట, ఎస్వీ జూ పార్క్ వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించి ఆరోగ్యంతో పాటు పర్యాటక రంగానికీ ప్రాధాన్యం కల్పించినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి జీవన విధానంలో యోగా భాగం కావాలని అన్నారు. యోగా ద్వారా క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన ఆలోచనా విధానం పెంపొందుతుందని, యువత సామాజిక రుగ్మతలకు దూరంగా ఉండేందుకు ఇది దోహదపడుతుందని చెప్పారు. అనంతరం ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా గురువు వై. కుమారి క్రాంతి ఆధ్వర్యంలో గంటపాటు యోగాసనాలు నిర్వహించారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ. ఆర్. ఉష, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్‌పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. పసుపులేటి హరి ప్రసాద్, ఆర్డీవో రామ్మోహన్, అదనపు ఎస్పీలు, నారాయణ విద్యాసంస్థల డి జి ఎం కొండలరావు ,డి ఈ ఓ కె వి ఎన్ కుమార్ ,ఎస్వీ యూనివర్సిటీ వీ సి నసింగా రావు ,రెక్టర్ అప్పారావు ,ఎస్వీయూ రిజిస్ట్రార్ భూపతి నాయుడు ఇతర వార్సిర్ట్ సిబ్బంది ,వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీహరికోటలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

సూళ్లూరుపేట, జూన్ 21, ప్రభాతవార్త



సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోటలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షార్ కంట్రోలర్ రమేష్ బాబు మాట్లాడుతూ వృత్తి పరంగా ఎన్నో ఒత్తిళ్లతో పనిచేసే శ్రీహరికోట ఉద్యోగులు యోగాను అభ్యసిస్తే ప్రశాంతంగా తమ విధులను నిర్వహించుకునేందుకు వీలవుతుందని ఆయన చెప్పారు. అలాగే షార్ డైరెక్టర్ ముత్తు చళియన్ బెంగళూరు నుంచి ఆన్లైన్ ద్వారా షార్ కుటుంబ సభ్యులందరికీ యోగా దినోత్సవ సందేశంతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షార్ ఉద్యోగ కుటుంబ సభ్యులు, సిఐఎస్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

### యోగా దినోత్సవంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఎమ్మెల్యేలు గురజాల, డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు.

చిత్తూరు, జూన్ 21 ప్రభాతవార్త:

ఆరోగ్య జీవితం కోసం ప్రతి ఒక్కరు ప్రతి రోజు యోగా సాధన చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు పేర్కొన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా టూరిజం శాఖ, భారత ఆయుష్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 7 గంటలకు చిత్తూరు పివికెఎన్ డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్‌నాయుడు, డాక్టర్ కలికిరి మురళీ మోహన్‌లు ముఖ్య అతిథిలుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒక గంట పాటు యోగా శిక్షకులు జి.శ్రీనివాసులునాయుడు, బాబునాయుడుల ఆధ్వర్యంలో యోగా కార్యక్రమంలో అందరు పాల్గొని యోగాసనాలు వేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ యోగాను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా జీవితాంతం ఆచరించే ఆరోగ్యకరమైన జీవన విధానంగా ప్రతి ఒక్కరు స్వీకరించాలన్నారు. యోగా వలన కలిగే లాభాలను వివరించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం, యోగాంధ్ర-2026 కార్యక్రమాలను విజయవంతం చేయడంలో విశేష కృషి చేసిన ప్రజాప్రతినిధులు, యోగా గురువులు, ఆయుష్‌శాఖ అధికారులు, క్రీడా శాఖ సిబ్బంది, వివిధ శాఖల అధికారులను జాయింట్ కలెక్టర్ అభినందించారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయన్నారు. యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాయ నిర్మాణం జరుగుతుందన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గత 11 సంవత్సరాలుగా జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఉద్యమంలా నిర్వహించుకుంటున్నామని, ప్రధాని మోడి, సిఎం నారా చంద్రబాబునాయుడు ఈ ఉద్యమంను ముందు వరుసలో వుండి నడిపిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్‌నాయుడు, డాక్టర్ కలికిరి మురళీ మోహన్‌లు, టూరిజం అధికారి గౌరిలు విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, ఆర్డీఓ శ్రీనివాసులు, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, జిల్లా స్పోర్ట్స్ అధికారి ఉదయ్‌కుమార్, ఆయుష్ నోడల్ ఆఫీసర్ గోవిందప్ప, టూరిజం ఆఫీసర్ ఎమ్ నరేంద్రకుమార్, టూరిజం మేనేజర్ గౌరీ, యోగా గురువులు బాబునాయుడు, శ్రీనివాసులునాయుడు, ఆయుష్ యోగా ట్రైనర్స్ రాజేంద్రనాయుడు, మురళీమోహన్, కె.హేమలత, డి.అనురాధ, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, డాక్టర్ తులసీ, యోగ వర్క్ ఇన్‌ఛార్జీ డాక్టర్ అస్మా అనుజ్, యోగ రిజిస్ట్రేషన్ ఇన్‌ఛార్జీ, ఎస్ఎస్ఎ పిఓ వెంకటరమణ, డిఎంహెచ్ఓ డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి, జడ్పీ సిఇవో రవికుమార్‌నాయుడు, డ్వామా పిడి రవికుమార్, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరీ, డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి, ఇతర జిల్లా అధికారులు, ఎంఇఓలు, ఉపాధ్యాయులు, యోగ మాస్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఆశా వర్కర్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




యోగాసనాల కార్యక్రమంను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్‌నాయుడు, డాక్టర్ కలికిరి మురళీమోహన్ తదితరులు.





# యోగతో శారీరక దృఢత్వం.. మానసిక వికాసం





## టిటిడి ఇఒ రవిచంద్ర

తిరుమల, జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:

ప్రతిరోజూ యోగాభ్యాసం చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం, ప్రశాంతతను పెంపొందించుకోవచ్చని టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర తెలిపారు. శ్రీవారి సేవలో నిత్యం నిమగ్నమై లక్షలాది మంది భక్తులకు సేవలందించే టిటిడి ఉద్యోగులు యోగను అలవర్చుకుంటే ఆరోగ్యవంతమైన, ఆనందమయమైన జీవితం గడపడంతో పాటు వారి కుటుంబాల్లోనూ సంతోషం వెల్లివిరుస్తుందన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం టిటిడి పరిపాలనా భవనం పరేడ్ మైదానంలో యోగ కార్యక్రమం జరిగింది. టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర యోగ ప్రాముఖ్యతను వివరించారు. గత 14 రోజులుగా క్రమశిక్షణతో యోగ సాధన చేసిన ఉద్యోగులు, సిబ్బందిని ఈఓ ప్రత్యేకంగా అభినందించారు. తాను కూడా ఒకప్పుడు బలవంతంగా యోగ ప్రారంభించినప్పటికీ, అది క్రమంగా అలవాటై ఆరోగ్యవంతమైన జీవనశైలికి దారి తీసిందని తన అనుభవాన్ని పంచుకున్నారు.

టిటిడి జెఈఓ డాక్టర్ ఎ. శరత్ మాట్లాడుతూ గతంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఒక రోజు మాత్రమే నిర్వహించేవారని, ఇఒ ముద్దాడ రవిచంద్ర ఆదేశాల మేరకు జూన్ 7 నుండి 21 వరకు 14 రోజుల పాటు టిటిడి సంస్థల్లో విస్తృత స్థాయిలో యోగ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఉద్యోగులందరూ ఇదే స్ఫూర్తితో యోగను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ధ్యాన మూలమిదం జగత్ సీడీ, పుస్తకావిష్కరణ, స్విమ్స్ వారు రూపొందించిన బ్రోచర్ ను టిటిడి ఈవో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముందు పూజా కార్యక్రమం, జ్యోతి ప్రజ్వలనతో యోగ దినోత్సవాన్ని ప్రారంభించారు.

అనంతరం "ధ్యాన మూలమిదం జగత్", "యోగ - ఒక పరిచయం" సీడీ మరియు పుస్తకాన్ని ఈవో ఆవిష్కరించారు. ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన యోగాసనాలను అధికారులు, సిబ్బంది, విద్యార్థులు సమిష్టిగా అభ్యసించారు. గత 14 రోజుల యోగ శిక్షణలో ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులకు ఇఒ ప్రశంసా పత్రాలు అందజేశారు. టిటిడి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పిఆర్ఓ (ఎఫ్ఏసీ) నీలిమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఇన్‌చార్జి కార్యదర్శి డాక్టర్ మేడసాని మోహన్, సివిఎస్ఓ కె.వి. మురళీకృష్ణ, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

### -కాణిపాకం ఆలయ ఛైర్మన్, ఈఓలు



కాణిపాకం, జూన్ 21 ప్రభాతవార్త:

నిరంతరం యోగా చేయడం ద్వారా మానసిక ఒత్తిడి తొలగి సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని కాణిపాం దేవస్థానం ఛైర్మన్ వి.మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్‌లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకుని ఆదివారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో యోగాంధ్ర కార్యక్రమంను ఘనంగా నిర వ్రహించారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆలయ అధికారులు, సిబ్బంది, ఉభయదారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది యోగాసనాలు వేశారు. ఈకార్యక్రమాన్ని ఆలయ ఛైర్మన్ మణినాయుడు జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం యోగా చేయడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కలుగుతుందన్నారు. అలాగే ఆలయ ఉద్యోగులు నిరంతరం పనిభారంతో ఒత్తిడి కి గురవుతుంటారని, ఈనేపథ్యంలో యోగా చేయడం ద్వారా ఒత్తిడిని జయించవచ్చునని తెలిపారు. అలాగే దేవస్థానం ఆస్థానం మండపంలో రేపటి నుండి ప్రతి రోజూ ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు యోగా కార్యక్రమాన్ని నిర్వహించడానికి నిర్ణయం తీసుకుకోవడం జరిగిందన్నారు. ఆలయ డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఏఈఓలు ఎస్వీ.కృష్ణారెడ్డి, హరిమాధవరెడ్డి, ప్రసాద్, ధనపాల్, సూపరెండెంట్‌లు వాసు, కోదండపాణి, సీఎఫ్ఓ నాగేశ్వరరావు, అర్చకులు, వేదపండితులు, దేవస్థానం సిబ్బంది, యోగా ట్రైనర్ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

# పవన్ ప్యాకేజీల కోసమే పార్టీ పెట్టాడు



## పోలీసులు యమకింకరుల్లా తయారయ్యారు

## తీవ్ర స్థాయిలో మండిపడ్డ ఆర్.కె,రోజా

పుత్తూరు, జూన్ 21 ప్రభాతవార్త :

జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రజల కోసం పార్టీ పెట్టలేదని, ప్యాకేజీల కోసమే పెట్టాడని వైసిపికి చెందిన పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా ఆరోపించారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన కొన్ని సంఘటనల పట్ల పవన్‌కల్యాణ్ స్పందించిన తీరుపై ఆమె తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసలు పవన్‌కల్యాణ్ రాజకీయాలకే పనికిరాడని అతనొక పొలిటికల్ బఫూన్ అని పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని వడమాలపేట మండలంలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆమె పవన్‌కల్యాణ్ చేస్తున్న రాజకీయాలను ఎండగట్టారు. విజయవాడ వద్ద కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో కాపు కులానికి చెందిన గాదె సాయికృష్ణను పోలీసులు లాకప్‌డెత్ చేసిన సంఘటనలో పవన్ కల్యాణ్ రెండు నాల్కల ధోరణితో వ్యవహరించారన్నారు. సాయికృష్ణ లాకప్‌డెత్‌పై సిబిఐ విచారణ వేసేంత వరకూ తాము వదిలిపెట్టమని హెచ్చరించారు. జనసేన పార్టీకి చెందిన వాళ్లయినా, తన కులానికి చెందిన వారైనా అన్యాయంగా చనిపోతే తనకు ఏమీ పట్టనట్టుగా వుంటాడన్నారు. ప్రజల కోసం రాజకీయాలు చేయడని, కేవలం ప్యాకేజీల కోసం రాజకీయాలు చేస్తాడని ఎద్దేవా చేశారు. వైసిపి అధినేత వై.ఎస్.జగన్మోహనరెడ్డి గట్టిగా మాట్లాడడం వల్లే సాయికృష్ణ తల్లికి న్యాయం జరిగిందని తెలిపారు. జగనన్న సీన్‌లోకి వచ్చిన తర్వాతే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లాకప్ డెత్ చేసిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజును సస్పెండ్ చేసి, కేసు విచారణకు ప్రత్యేక విచారణ బృందాన్ని నియమించారన్నారు. కులం కోసం పార్టీ పెట్టలేదని ఇపుడు చెబుతున్న పవన్‌కల్యాణ్ ఎన్నికలపుడు కులభావన చూపించి తనకు ఓట్లేయాలని కాపులను ఎందుకు అడుక్కున్నాడో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. మృతి చెందిన సాయికృష్ణ కుటుంబం జనసేన పార్టీ కార్యకర్తలని, ఎన్నికల్లో కష్టపడి పనిచేశారని తెలిపారు. పార్టీ జెండా మోసిన వారికి అన్యాయం జరిగినా పవన్ కల్యాణ్ పట్టించుకోవడం లేదన్నారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు ఎపుడైనా తన ప్రభుత్వంలో రేప్, గల్లంతు, ఎవరైనా అన్యాయంగా చనిపోయినా సిట్ వేసి చేతులు దులుపుకున్న సందర్భాలున్నాయని గుర్తు చేశారు. సాయికృష్ణ లాకప్ డెత్ కాకుండా దళిత బిడ్డ క్రాంతి కూడా పోలీసుల వల్లే ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పోలీసులు యమకింకరుల్లా తయారయ్యారని, పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన వారు తిరిగొస్తారనే నమ్మకం పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులకు ప్రజలను చంపే అధికారం ఎవరిచ్చారని సూటిగా ప్రశ్నించారు. కేసులు పెట్టి కోర్టులో నిలబెడితే న్యాయస్థానాలు శిక్షలు విధిస్తాయన్నారు. సాయికృష్ణ క్రిమినల్ కాబట్టి...క్రిమినల్‌కు తన సపోర్ట్ వుండదని పవన్ కల్యాణ్ బహిరంగంగా చెప్పాడని, అయితే అదే క్రిమినల్ అయిన సాయికృష్ణను చంపిన సిఐ నాగరాజును సస్పెండ్ చేసి, కేసు పెట్టిన కూటమి ప్రభుత్వంలో ఇంకా అతనెందుకు కొనసాగుతున్నాడో తెలీదన్నారు. సాయికృష్ణపై ఏ కేసులున్నాయో కూడా పవన్‌కల్యాణ్‌కు తెలీదని, అసలు తల, తోకా లేకుండా మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. అలాగే 2017 ఆగస్టులో చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో ప్రీతి చనిపోతే, 2019 ఎన్నికలు పూర్తయి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చేంత వరకూ ఆ విషయమై పవన్ మాట్లాడలేదని తెలిపారు. జగనన్న మంచిమనసుతో ప్రీతి తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి, 5 ఎకరాల వ్యవసాయ భూమి, ఇంటి స్థలం ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా సుగాలి ప్రీతి కేసు కోసం మాట్లాడకుండా, ఆ కేసులో వైసిపి ప్రభుత్వం సాక్షాలు తారుమారు చేసిందని అవగాహన లేకుండా చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఒక మహిళను లోబరుచుకుని అయిదు సార్లు అబార్షన్ చేయించడమే కాకుండా, ఆమె తనకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించినందుకు ఆమెను నడిరోడ్డుపై కొట్టించిన ఆ ఎమ్మెల్యేను పవన్‌కల్యాణ్ పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదు సరికదా కనీసం కేసు కూడా పెట్టలేదని తెలిపారు. ఆ బాధిత మహిళకు నేటికీ న్యాయం జరగలేదని విచారం వ్యక్తం చేశారు.

## శివయ్య హుండీలో చోరీకి యత్నం

### పట్టుబడ్డ దొంగ



శ్రీకాళహస్తి, జూన్ 21 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం రాత్రి రాజమండ్రికి చెందిన ఓ యువకుడు హుండీల్లో చోరికి పాల్పడి సిబ్బందికి పట్టుబడి కట కటాల పాలైన సంఘటన చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని స్వామి వారి గర్భగుడి వద్ద నాలుగు హుండీలు ఏర్పాటు చేసి ఉన్నారు. హుండీలు నిండి ఉండటంతో ఓ యువకుడు రాజమండ్రికి చెందిన యువకుడు ఆలయంలోని వచ్చాడు. భక్తులు, సిబ్బంది చూస్తుండగానే ఆ యువకుడు హుండీ పక్కన ఉన్న స్థంభంపై ఎక్కి హుండీలో చేయి పెట్టి సుమారు రూ.పాతిక వేలు తీసుకున్నట్లు తెలిసింది. అయితే అక్కడే ఉన్న పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, దఫేదార్ సుధాకర్, సెక్యూరిటి సిబ్బంది గమనించి పట్టుకున్నారు. అప్పటికే ఆతను మద్యం సేవించి ఉన్నట్లు గుర్తించారు. అప్పుడే అక్కడకు వస్తున్న ఇఒ బికె వెంకటేశుకు సమాచారం అందించారు. ఆయన సూచనల మేరకు దొంగను పోలీసులకు అప్పగించారు.

### ఇది మొదటిసారా? లేక ప్రతినెల ఇలా చేస్తున్నారా?

శ్రీకాళహస్తీశ్వరుని హుండీల లెక్కింపుల్లోనూ, అలాగే హుండీల వద్ద ఎప్పుడూ భక్తులు రద్దీగా ఉంటారు. అయితే ఈ హుండీల్లో నగదుతోపాటు వెండి నాగపడగలు నిండుతాయి. ప్రతి నెల రాజమండ్రి నుంచి ముగ్గురు యువకులు రావటం చోరీలకు పాల్పడటం జరుగుతుందని తెలిసింది. అయితే ఆదివారం మాత్రం ఒక్కడే వచ్చినట్లు సమాచారం. నాలుగు రోజులుగా హుండీలు నిండాయి. లెక్కింపు జరపాల్సి ఉంది. ఆదివారంరాత్రి ఒక్కడే వచ్చాడు. హుండీలు నిండి ఉండటంతో గమనించిన ఆతను లక్కిచాన్సు అని చోరికి పాల్పడ్డాడు. అక్కడ విధినిర్వహణలో ఉన్న వారు పట్టుకున్నారు. ఆతని చేతికి రూ. పాతిక వేలు దొరికినట్లు సమాచారం. దాంతో పోలీసులకు అప్పగించారు. విచారణలో తేలాల్సి ఉంది.

### పోలీసుల విచారణ:

ఈ సంఘటనకు సంబంధించి వన్‌టౌన్ ఇన్‌చార్జి సిఐ నాగరాజు పర్యవేక్షణలో విచారణ చేపట్టారు. అయితే ఆతను తాగి ఉండటంతో ఆతను చెబుతున్న సమాచారం వాస్తవమా? లేక ఫేకా? అని పరిశీలిస్తున్నారు. పోలీసుల ప్రాథమిక విచారణలో ఆతను రాజమండ్రికి సమీపంలోని తాటితోట వైయస్ఆర్ కాలనీ అని తేల్చారు. ఆతని తండ్రి విజయ్ అని ఆతని పేరు సత్తి వెంకటలక్ష్మణ్(48) అని రాబట్టారు. అయితే ఆతను తాగి ఉండటంతో ఆతను చెబుతున్నది వాస్తమా?; అబద్ధమా? అని విచారిస్తున్నారు. ఆతని వద్ద ఉన్న సొమ్మునుస్వాధీనం చేసుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో హుండీల భద్రత ప్రశ్నార్థకంగా మారింది.

## అపోలో యూనివర్సిటీ డీన్ భాస్కర్‌రెడ్డికి జాతీయ అవార్డు



**చిత్తూరు, జూన్ 21 ప్రభాతవార్త:** ది అపోలో యూనివర్సిటీకి చెందిన అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ డాక్టర్ కె.భాస్కర్‌రెడ్డికి ఔషధ శాస్త్ర పరిశోధన, విద్యా రంగంకు చేసిన విశిష్ట సేవలకు తమిళనాడు రాష్ట్రంకు చెందిన అసోసియేషన్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టీచర్స్ ఆఫ్ ఇండియా(ఎపిటిఐ) తమిళనాడు శాఖ ప్రతిష్ఠాత్మక రిసెర్చర్ ఇన్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అవార్డు-2026 ప్రదానం చేసింది. చెన్నైలోని శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌లో నిర్వహించిన ఎంపవరింగ్ ఫ్యూచర్ ఫార్మసిస్ట్స్ త్రూ రీసెర్చ్, ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ జాతీయ సదస్సు సందర్భంగా డాక్టర్ కె.భాస్కర్‌రెడ్డికి ఈ అవార్డును అందజేశారు. ఫార్మాస్యూటికల్ పరిశోధనలు, విద్యా నాయకత్వం, వినూత్న ఆవిష్కరణలు, శాస్త్రీయ ప్రచురణలు, పేటెంట్లు, అధ్యాపకులు-విద్యార్థుల్లో పరిశోధనా సంస్కృతిని పెంపొందించడంలో డాక్టర్ భాస్కర్‌రెడ్డి అందించిన విశిష్ట సేవలను గుర్తించి ఈ పురస్కాంకు ఎంపిక చేసినట్లు ఎపిటిఐ తమిళనాడు శాఖ ప్రకటించింది. ఈ సందర్భంగా డాక్టర్ కె.భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తనకు లభించిన ఈ గౌరవంను తన గురువులు, సహచరఅధ్యాపకులు,పరిశోధక విద్యార్థులు, శిష్యులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య రంగంలో కొత్త సవాళ్ళను ఎదుర్కోవడానికి వినూత్న ఆవిష్కరణలు, అనువర్తిత పరిశోధనలు, పరస్పర సహకారంతో కూడిన శాస్త్రీయ కృషి అత్యంత అవసరమన్నారు. డాక్టర్ భాస్కర్‌రెడ్డికి ప్రతిష్ఠాత్మక పురస్కా రం లభించడంతోదిఅపోలోయూనివర్సిటీయాజమాన్యం,అధ్యాపకులు,విద్యార్థులు,సిబ్బదిహర్షం వెలిబుచ్చారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక - కడ పి.డి. వికాస్ మర్మత్

కుప్పం, జూన్ 21 ప్రభాతవార్త



నియోజకవర్గస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంను సోమవారం కుప్పం మండల కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ఉదయం 10.30గంటలనుంచి మధ్యాహ్నం 1గ ంట దాకా ప్రజలనుంచి నేరుగా వినతులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## బహిరంగంగా మద్యంతాగిన వారిపై కేసులు

– ఎక్సైజ్ సిఐ నాగరాజ

కుప్పం, జూన్ 21 ప్రభాతవార్త



కుప్పం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బహిరంగంగా మద్యం తాగుతున్న నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ నాగరాజ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో గత వారం రోజులుగా చేపడుతున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వారితో పాటు పదిమంది వ్యక్తులనుంచి మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశామన్నారు. బహిరంగ ప్రాంతాల్లో మద్యం సేవించడంపై నిషేధం ఉందన్నారు. మద్యం తాగేవారు బహిరంగంగా మద్యపానం చేయరాదని హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఈసందర్భంగా మద్యం దుకాణాల్లో సైతం తనిఖీలు చేపట్టినట్లు ఎక్సైజ్ సిఐ తెలిపారు.

## యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి

– ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

కుప్పం, జూన్ 21 ప్రభాతవార్త



నిత్య జీవితంలో ప్రజలు యోగాను భాగంగా చేసుకోవాలని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పిలుపునిచ్చారు. ఆదివారం కుప్పంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయన ప్రసంగించారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుందన్నారు. ఆరోగ్యవంతమైన ఆంధ్ర ప్రదేశ్‌హ సాధనకు యోగావంటి ఆరోగ్యకరమైన అలవాట్లు ఎంతో అవసరం అన్నారు. ఆరోగ్య వంతమైన సమాజానికి యోగా ఎంతో దోహదపడుతుందన్నారు. సిఎం చంద్రబాబునాయుడు సైతం యోగాను రాష్ట్రంలో ప్రోత్సహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కడ పి.డి. వికాస్ మర్మత్ దంపతులు, సిఎం పిఎ శ్రీకాంత్, కమీషనర్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్, కడ సభ్యురాలు సుగుణ మ్మ,మాజీ సర్పంచులు గోపీనాథ్, డాక్టర్ వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు కన్నన్, సోమశేఖర్, కార్పోరేషన్ డైరెక్టర్ తిరుమగళ్, రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, కౌన్సిలర్ వేలు, జనసేన ఇన్‌చార్జ్ నరేష్, బిజెపి తులసి నాథ్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, విస్తరణ కమిటీ సభ్యుడు మంజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌డి ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స



– పది కిలోల అండాశయ కణతి తొలగింపు !!

కుప్పం, జూన్ 21 ప్రభాతవార్త

కడుపు నొప్పితో తీవ్రంగా బాధపడే ఓ మహిళకు శస్త్ర చికిత్స నిర్వహించి పది కిలోల అండాశయ కణతి తొలగించినట్లు బిఆర్‌డి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు తెలిపారు. తమిళనాడు రాష్ట్రం నాట్రంపల్లికి చెందిన సెల్వి (48) గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడేదన్నారు. ఆమెను పరీక్ష చేయగా కడుపులో కణతి ఉన్నట్లు గుర్తించామన్నారు. సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ హరిత మండవ, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ హరీష్, డాక్టర్ సిద్ధేశ్వర్‌లు విజయవంతంగా మహిళ కడుపు నుంచి పది కిలోల అండాశయ కణతిని తొలగించారన్నారు. ప్రస్తుతం సెల్వి ఆరోగ్యంగా ఉందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ధనశేఖర్, చంద్రశేఖర్, దివాకర్, కార్తీక్, మనోహర్ పాల్గొన్నారు.




## యోగాంధ్ర పోటీల్లో ప్రతిభ చూపిన తేజశ్రీ

కుప్పం, జూన్ 21 ప్రభాతవార్త

యోగాంధ్ర పోటీల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై కుప్పంకు చెందిన తేజశ్రీ ప్రతిభ చాటింది. ఆదివారం చిత్తూరు నగరంలోని పివికెఎన్ డి గ్రీ కాలేజ్‌లో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా తరపున రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న తేజశ్రీకి జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజే ంద్రన్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీ మోహన్ ధృవపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా వారు తేజశ్రీని అభినందించారు. కుప్పం పట్టణంకు చెందిన కృష్ణంరాజు, శ్యామల దంపతుల కుమార్తె తేజశ్రీ చిన్నతనం నుంచే యోగాపై ఆసక్తి పెంచుకుని రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## యోగాతో మానసిక ప్రశాంతత సాధ్యం

– ఏరియా ఆస్పత్రి వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్

కుప్పం, జూన్ 21 ప్రభాతవార్త



యోగాతో మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని కుప్పం ఏరియా ఆస్పత్రి వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్ పేర్కొన్నారు. ఆదివారం ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏరియా ఆస్పత్రిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు, సిబ్బంది యోగాసనాలు వేశారు. వైస్‌ఛైర్మన్ మాట్లాడుతూ ప్రజలు నిత్య జీవితంలో యోగాను అలవాటు చేసుకుంటే చక్కటి ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. యోగాను నిత్య జీవితంలో అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎస్ డాక్టర్ విజయకుమారి, ఆస్పత్రి కమిటీ సభ్యులు డాక్టర్ ప్రశాంత్ గౌడ, రాధ, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతో మానసి కోల్లాసం సాధ్యం

రామకుప్పం, జూన్ 21 ప్రభాతవార్త.

యోగాసనాలతో మానసి కోల్లాసం ,మంచి ఆరోగ్యం లభిస్తుందని మండల అధ్యక్ష,మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆదివారం యోగా దినోత్సవాన్ని శ్రీ సుబ్రమణ్య స్వామి ఆలయం వద్ద కూటమి నేతలు, అధికారులు యోగాసనాలు చేపట్టారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని ప్రజలందరూ ఉదయాన్నే యోగాసనాలు, వ్యాయామాలతో రోజంతా మానసిక ఉల్లాసంతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు సీతాపతి, గుర్రప్ప ,రవి రెడ్డి ,హరీష్, రాజసింహ, జ్ఞాన శేఖర్ రెడ్డి, బాలరాజు, అవినాష్ రెడ్డి, నాగరాజు, ఆంజనేయప్ప, జనార్దన్ రెడ్డి,అదిల్, భాస్కర్, మంజునాథ్, ఆనంద్, సుభాష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని సన్నిధిలో విశాఖ తూర్పు ఎమ్మెల్యే

కాణిపాకం, జూన్ 21 ప్రభాతవార్త:



విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆదివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్,అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే వారు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, సూపరెండెంట్ వాసు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలకు నిధుల కొరతతో అవస్థలు

రామకుప్పం, జూన్ 20 ప్రభాతవార్త

మండలంలోని 23 పంచాయతీల్లో నిధుల కొరతతో అవస్థలు పడుతున్నారు. పంచాయతీలోని పారిశుద్ధ్య కార్మికులకు జీతభత్యాలు, డ్రైనేజీలు, వీధి దీపాలు, త్రాగునీటి సమస్యలు, ఇతర మౌలిక సదుపాయాలకు నిధులు లేక పంచాయతీ ఇవోలు, కార్యదర్శిలకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. గత మూడు నెలలుగా నిధుల కొరతతో పారిశుద్ధ కార్మికులు, చెత్త సేకరణ బండి డ్రైవర్లు జీతభత్యాలు ఇవ్వలేకపోతున్నారు. చల్దిగానిపల్లి బీసీ కాలనీలో వీధిలైట్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన చెత్త సేకరణ బండి డ్రైవర్లకు కూడా జీతాలు ఇవ్వలేక వారు కూడా నిలిచిపోయే పరిస్థితి లేకపోలేదు. ఉన్నతాధికారులు పంచాయతీల అభివృద్ధి కొరకు నిధులు సమకూర్చి ఇవ్వాల్సి ఉంది.

## ఘనంగా దివంగత మాజీ మంత్రి కుతూహలమ్మ జయంతి



**పెనుమూరు, జూన్ 21 ప్రభాతవార్త:** దివంగత మాజీ మంత్రి గుమ్మడి కుతూహలమ్మ జయంతి వేడుకలను ఆదివారం పెనుమూరులో వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వైకాపా నాయకులు కొర్రా వీరరాఘువులు, అన్నే హరికృష్ణల ఆధ్వర్యంలో స్థానిక చెక్‌పోస్టు కూడలి వద్ద మాజీ మంత్రి కుతూహలమ్మ చిత్రపటం వుంచి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు చంద్రారెడ్డి, శివశంకర్‌రెడ్డి, హేమంత్, రాజేష్, మధు, మున్నా, కృష్ణమూర్తి, రమేష్, వైఎస్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్ ఎదుట చేనేత కార్మికుల ధర్నా

**పెనుమూరు, జూన్ 21 ప్రభాతవార్త:** చేనేత కార్మికుల హక్కుల సాధనకై కలెక్టరేట్ ఎదుట సోమవారం ఉదయం 10.30 గంటలకు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర చేనేత కార్మిక యూనియన్ కార్యదర్శి షణ్ముగవర్మ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంకు జిల్లాలోని చేనేత కార్మికులు, నాయకులు, సహకార సంఘాల సభ్యులు, చేనేత అనుబంధ వృత్తుల వారు భారీగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. చేనేత రంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ ఎత్తున నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## యోగాతో మానసిక ఉల్లాసం



పెనుమూరు, జూన్ 21 ప్రభాతవార్త: దేహదారుఢ్యం, మానసిక ఉల్లాసానికి యోగా ఎంతో అవసరమని మండల తెలుగుదేశం అధ్యక్షులు పెద్దినేని రుద్రయ్యనాయుడు అన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రుద్రయ్యనాయుడు యోగాసనాలు చేసి అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరి దైనందిత జీవితంలో పని ఒత్తిడి సహజమని, దీంతో అనారోగ్యం పాలవుతన్నారన్నారు. మానసిక ఒత్తిడిని అధికమించాలంటే ప్రతి ఒక్కరు రోజులో ఒక గంట సమయం యోగాకు కేటాయించాలన్నారు. యోగాను ఇప్పటి నుండి విద్యార్థులు అలవరచుకుంటే జ్ఞాపకశక్తి పెరిగి శారీరకంగా మానసికంగా ఉత్తేజంగా వుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నీలకంఠేశ్వరరెడ్డి, డిప్యూటీ ఎంపిడిఓ ఢిల్లీబాబు, ఎంఇఓ-2 భాస్కర్‌నాయుడు, పిడి చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**చిత్తూరుహెల్త్, జూన్ 21 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిశీలించి పరిష్కరించడానికి చిత్తూరు జిల్లా పాత పోలీసు కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుండి పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తుషార్ డూడి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై తమ సమస్యలను పోలీసు అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు.

## యోగాతో ఆరోగ్య సమాజ ఆవిష్కరణ



***యాదమరి, జూన్ 21 ప్రభాతవార్త:*** ప్రతి ఒక్కరు అనునిత్యం ఒక గంట సమయం యోగా చేస్తే ఆరోగ్య సమాజ ఆవిష్కరణ జరుగుతుందని ఎంపిడిఓ పెంచల వీరేంద్ర పేర్కొన్నారు. యాదమరి ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం పురస్కరించుకుని మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో అనునిత్యం ఒత్తిడి అనేది సహజంగా వుంటుందని, ఒత్తిడిని జయించడానికి యోగాను అనునిత్యం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ రామచంద్ర, మండల స్వర్ణ గ్రామం అధికారి చంద్ర, మండల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ లావణ్య, సింగిల్‌విండో ఛైర్‌పర్సన్ చిత్రానాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొరార్జీ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌రబ్బీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**చిత్తూరుహెల్త్, జూన్ 21 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం ఉదయం 9.30 గంటల నుండి కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించి వారి సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించి సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించడానికి కృషి చేయాలని ఆదేశించారు.

## నిరంతర ఆధ్యాయంతోనే మెరుగైన వైద్య సేవలు

– ది అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వినోద్‌భట్

**చిత్తూరుహెల్త్, జూన్ 21 ప్రభాతవార్త:** మనోవైద్య రంగంలో తాజా పరిణా మాలను ఎప్పటికప్పుడు



తెలుసుకుంటూ నిరంతరం ఆధ్యాయనం కొనసాగించడం ద్వారా రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించవచ్చు ననిది అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్.వినోద్‌భట్ అన్నారు. అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సైకియాట్రీ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రాపిడ్ అపోలో సైకియాట్రీ ప్రిపరేషన్ ఫర్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ కార్యక్రమంకు వైస్ ఛాన్సలర్ డాక్టర్ వినోద్‌భట్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి శాస్త్రీయ సదస్సులు భవిష్యత్ వైద్యుల్లో ఆత్మవిశ్వాసంను పెంపొందించడమే కాకుండా నాణ్యమైన వైద్య సేవలను అందుబాటుకు దోహదపడుతాయన్నారు. ఎఐఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్ మాట్లాడుతూ వైద్య విద్యలో నాణ్యతను పెంచేందుకు ఎఐఎంఎస్ఆర్ ఆధునిక శిక్షణా కార్యక్రమాలకు నిత్యం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఎపిఎంసి పరిశీలకులు డాక్టర్ చింతల నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు నిర్వహించే సిఎంఇ కార్యక్రమాలు, పరీక్షలతో పాటు వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ సదస్సులో నెల్లూరు ఎసిఎస్ఆర్ ప్రభుత్వ వైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుభానీ షేక్, ఎఐఎంఎస్ఆర్ మాజీ ప్రొఫెసర్, సైకియాట్రీ విభాగ మాజీ అధిపతి, సీనియర్ సైకియాట్రిస్ట్ డాక్టర్ టిపి సుధాకర్, నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అనూష డి., ది అపోలో యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ భాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## ప్రపంచానికి యోగాను అందించింది భారతదేశం

– కడ పి.డి. వికాస్ మర్మత్ – సిఎం నేతృత్వంలో ఆరోగ్యాంధ్రకు కార్యక్రమాలు .. ఘనంగా యోగా దినోత్సవం !!

కుప్పం, జూన్ 21 ప్రభాతవార్త





ప్రపంచానికి భారతదేశం యోగా వంటి అమూల్యమైన జీవన విధానాన్ని అందించిందని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎంఎఫ్‌సి జూనియర్ కాలేజ్ ఆవరణలో12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంను కడ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కడ పి.డి. మాట్లాడుతూ ఆధునిక జీవన శైలిలో పెరుగుతున్న ఒత్తిడి, అనారోగ్య సమస్యల నుంచి బయటపడేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యోగా ద్వారా శరీర దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, రోగ నిరోధక శక్తి పెరుగుతాయన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ప్రదిల ఆరోగ్యం, సంక్షేమం కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సాధనకు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. అందులో భాగంగానే యోగా వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రజల్లో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. యోగాను ప్రతి ఇంటికి తీసుకెళ్లి ఆరోగ్య కుప్పం,ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన న్న వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కడ పి.డి. సతీమణి, ఐఆర్ఎస్ అధికారిణి ప్రియ మీనా, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, సిఎం పిఎ శ్రీకాంత్, కమీషనర్ శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలనే పూజించాలి

కాణిపాకం, జూన్ 21 ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణకు మట్టితో తయారు చేసిన వినాయకుని విగ్రహాలనే పూజించాలని కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం ఈఓ కె.పెంచల కిషోర్ అన్నారు. ఈఏడాది రానున్న వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుని విగ్రహాలనే పూజించాలని ప్రజల్లో చైతన్యం తీసుకువస్తూ ఆదివారం అమలాపురంకు చెందిన వినాయక విగ్రహ నిమజ్జోనోత్సవం కమిటి ఆధ్వర్యంలో మట్టి వినాయకుని విగ్రహాలను కాణిపాకం దేవస్థానం వద్ద ఉచితంగా పంపిణీ చేశారు.ఈకార్యక్రమాన్ని ఆలయ ఈఓ పెంచల కిషోర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా పెద్దఎత్తున ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో మట్టి విగ్రహాలను ఏర్పాటు చేస్తుండంతో పర్యావరణం కలుషితమవుతోందని తెలిపారు. ఈనేపథ్యంలో పర్యావరణ హితం కోరే ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ఏర్పాటుచేసి పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు.ఈసందర్భంగా కమిటీ వ్యవస్థాపకులు కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణపై ప్రజలను చైతన్యపరస్తూ వినాయకచవితి సందర్భంగా మట్టి విగ్రహాలను పూజించే విధంగా గత ఏడాది 64 వేట విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈఏడాది కూడా విఘనాథుని చెంత ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ వినాయకచవితి సందర్భంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణాన్ని పరిరక్షించాలనితెలిపారు.ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీకాంత్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అలుగు కుంభాగ్రాన ప్రతిష్ట

– ద్రౌపది దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

వెదురుకుప్పం, జూన్ 21 ప్రభాతవార్త :



ద్రౌపదీ సమ్మేత ధర్మరాజుల ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత ఆలయంలోఎని గర్భగుడిలో మహిమాన్విత అలుగునఉ కుంభాగ్రాన నిలపే కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు. కార్యక్రమాల్లో పూజారులు ఎంతో నియమ నిష్ట లతో భక్తిశ్రద్దలతో కుండ పై కత్తిని నిలబెట్టడం జరిగింది. ఆలయం చుట్టు ప్రత్యేక పంబల మోతలతో పూజలు నిర్వహించి పూజారులు కుండలో కత్తి నిలుపుట చేపట్టారు. ఆలయ నిర్వహకులు, భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమ ఉభయదాతలుగా మారేపల్లెకు చెందిన జీవన్ బాబు వ్యవహారించారు. ఈ కార్యక్రమంలోఆలయ ధర్మకర్త పేట రాధాకృష్ణా రెడ్డి, నిర్వహకులు నరసింహా రెడ్డి, ఆంజనేయులు రెడ్డి, లోకనాధ రెడ్డి, ఆనంద రెడ్డి, జయరాం, జయరామ రెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా సాధనతో ఆరోగ్యవంతమైన జీవితం

చిత్తూరురూరల్, జూన్ 21 ప్రభాతవార్త:



యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యమవుతుందని చిత్తూరుశాసనసభ్యులు గురజాల జగన్‌మోహన్ తెలిపారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సంతపేట ఆర్ఆర్ గార్డెన్‌లో ఓంశాంతి ఆద్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ కలసి పాల్గొన్నారు. నిత్యం యోగాసనాలు, ధ్యానం చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో చుడా ఛైర్‌పర్సన్ కఠారిహేమలత, ఇతర కూటమినాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కుంబాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే

చిత్తూరురూరల్, జూన్ 21 ప్రభాతవార్త:



చిత్తూరు పట్టణం, కొంగారెడ్డిపల్లెలో విశ్వ బ్రాహ్మణుల ఆద్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ మహాకుంభాబిషేకంలో ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఉత్సవ నిర్వాహకులు, స్థానిక నాయకులు, వేద పండితులు పూర్ణకుంభస్వాగతం పలికారు. అనంతరం వీరబ్రహ్మేంద్రస్వామికి హారతి సమర్పించి పూజలు నిర్వహించారు. అలాగే వేదపండితులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచం అందించారు. కార్యక్రమాల్లో కుంభాబిషేక నిర్వాహకులు, తెదేపా నాయకులు రాజేష్‌కుమార్‌రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో ఘనంగా గణనాథునికి కళానివేదన

కాణిపాకం, జూన్ 21 ప్రభాతవార్త:



సత్యప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినా యకస్వామివారి దేవస్థానంలో ఆదివారం స్వామివారికి కళానివేదన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ప్రతినెలాఆలయంలో దేవాదాయశాఖ ఆదేశాల మేరకు పుష్కరిణి వద్ద కళానివేదన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అయితే ఈదఫా స్థానిక ఆస్థాన మండపంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈమేరకు బెంగుళూ రుకు చెందిన నృత్యశ్రీ సాయి అకాడమీ సంస్థకు చెందిన 300 మంది విద్యార్థులచే భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈకార్యమ్రానికి ఆలయ ఈఓ పెంచల కిషోర్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాకారులు ఆహ్లాదకర వాతావరణంలో ఇచ్చిన ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి.ఈసందర్భంగా ఈఓ కళాకారులను అభినందించి స్వామివారి జ్ఞాపికలను అందజేశారు ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు,అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం

శాంతిపురం, జూన్ 21 ప్రభాతవార్త అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శాంతిపురం మండలంలో ఘన ంగా నిర్వహించారు. స్థానిక శ్రీ పరమహంస యోగానంద పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆసనాలు వేశారు. ప్రిన్సిపాల్ ఆజాద్ హుసేన్, వైస్ ప్రిన్సిపాల్ పార్తీవులు యోగా ప్రాధాన్యత గురించి వివరించారు. ***నోబెల్ స్కూల్‌లో :*** బిజెపి మండల పార్టీ అధ్వర్యంలో స్థానిక నోబెల్ స్కూల్‌లో యోగా దినోత్సవంను ఘన ంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గజేం ద్ర మాట్లాడుతూ యోగా ఆవశ్యకత గురించి వివరించారు. కార్యక్రమంలో బిజెపి నేతలు పార్థసారథి, మంజునాథ్, కుమార్, వెంకటేష్, చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే తుమ్మిశి మోడల్ స్కూల్‌లో సైతం యోగా దినోత్సవం జరిపారు.

## శ్రీసిటీలో వేడుకగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



వరదయ్యపాళెం, జూన్ 21 ప్రభాతవార్త: శ్రీసిటీలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అత్యంత వేడుకగా, ఉత్సాహంగా ఆదివారం నిర్వహించారు. శ్రీసిటీ జనరల్ మేనేజర్ సన్యాసిరావు ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు స్థానిక విజిటర్స్ సెంటర్ ఆవరణలో జరిగిన యోగా కార్యక్రమంలో శ్రీసిటీ మరియు వివిధ పరిశ్రమల ప్రతినిధులు, పోలీసు శాఖ, సెజ్ డెవలప్మెంట్ కార్యాలయ సిబ్బంది, చిన్మయ, అకార్డ్ స్కూళ్ల విద్యార్థులు, స్థానికులు 180 మందికి పైగా పాల్గొన్నారు. ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా థీమ్‌గా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. యోగా గురువు, ఏపీ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ కార్యదర్శి ఎ.కోదండం ప్రత్యేక అతిథిగా విచ్చేసి, కార్యక్రమంలో పాల్గొన్న వారికి సూర్య నమస్కారాలు, వివిధ శ్వాస వ్యాయామాలు పట్ల శిక్షణ ఇవ్వడంతో పాటు యోగా వలన కలిగే పలు ప్రయోజనాలను వివరించారు. శ్రీసిటీలోని తులసి ఆయుర్వేద ఆసుపత్రికి చెందిన డాక్టర్ శివప్రసాద్, వైద్య బృందం ఇందులో పాల్గొన్నారు. శ్రీసిటీ నివాస ప్రాంతంలో క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న యోగా శిక్షణ కార్యక్రమాల పట్ల ప్రజలు చూపుతున్న విశేష ఆసక్తికి ఈ ఉత్సాహభరిత ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలుస్తోంది.

# సూళ్ళూరుపేట డివిజన్

## సూళ్లూరుపేటలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



సూళ్లూరుపేట, జూన్ 21 ప్రభాతవార్త: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆదివారం పలు ప్రైవేట్, ప్రభుత్వ సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ సమావేశ మందిరంలో రోటరీ సభ్యులు యోగా అభ్యసన కార్యక్రమాలను నిర్వహించారు. యోగా గురువు రమేష్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా జరుగుతున్న యోగ శిక్షణ కార్యక్రమాలు పురస్కరించుకొని రమేష్ సింగ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి బాబా, డాక్టర్ మస్తానమ్మ, సుంకర ప్రతిమ, అరుణ కుమారి, కుమారస్వామి, జనార్దన్, పరంధామయ్య, లక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు. అలాగే వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## యోగ భారతదేశ ఆధ్యాత్మిక ఆరోగ్య సంపద



సూళ్లూరుపేట, జూన్ 21 ప్రభాతవార్త: యోగా అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప ఆధ్యాత్మిక ఆరోగ్య సంపదని స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం స్థానిక జూనియర్ కళాశాల గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన యోగ దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా చేయడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత,ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. యోగాను ప్రతి ఒక్కరు దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న యోగా వేడుకల ద్వారా ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొంది యోగాను అభ్యసించాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ ఎస్సి ఎస్ చైర్మన్ ఏజి కిషోర్, మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ్య, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, సీఐ ఎం మురళీకృష్ణ, తాటిపర్తి ఆదినారాయణరెడ్డి, యోగ గురువులు నూతలపాటి శ్రీనివాసులు, సన్నాయి భాస్కర్, రంజిని, తాసిల్దార్ శైల కుమారి, విద్యుత్ శాఖ ఏడిఈ శేఖర్, పలు పాఠశాలల విద్యార్థులు, పుర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ కేసులకు అధైర్య పడను: కెఎస్ఆర్



పెళ్లకూరు, జూన్ 21 ప్రభాతవార్త: కలువకూరు ఇసుక రీచ్ వద్ద జరిగిన అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న సంఘటనలో అడ్డుకున్న సిబ్బందిపై దాడి చేశారన్న కేసులో అరెస్ట్ అయిన మాజీ ఎన్ డిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆ తరువాత పలు కేసులలో పిటి వారంటీ ద్వారా సుమారు 97 రోజుల పాటు నెల్లూరు సబ్ జైల్ నందు రిమాండ్‌లో ఉండి కండిషనల్ బెయిల్‌పై ఆదివారం నాడు విడుదలయ్యారు. సత్య నారాయణ రెడ్డి సబ్ జైలు నుండి వస్తున్నారన్న సమాచారంతో మండలంలోని వైయస్సార్సీపి కార్యకర్తలు, సత్యనారాయణ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పెద్ద ఎత్తున ఆయన నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించారు. చాలా రోజుల తర్వాత కెఎస్ఆర్ జైలు నుండి బయటకు రావడంతో కొంత మంది మహిళలు, కార్యకర్తలు ఆయనను పట్టుకుని ఉద్వేగానికిలోనై కన్నీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అక్కడున్న మహిళలు, కార్యకర్తలను ఉద్దేశించి ఎవ్వరు బాధపడవలసిన పనిలేదని నేను ఎప్పటికీ ప్రజల మనిషిని మీకు అండగా ఉంటానని ఎవ్వరు అధైర్య పడాల్సిన పనిలేదని ఇలాంటి అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని ప్రజల కోసం జరుగుతున్న అన్యాయాలను ఎదిరించడంలో వైఎస్సార్ సీపీ పార్టీ తరఫున జగనన్న వీర సైన్యకుడిగా మరల జైలుకు వెళ్లడానికైనా సిద్ధమన్నారు. నేను కండిషనల్ మెయిల్‌పై విడుదలయ్యానని కోర్టులు, చట్టాలపై గౌరవంతో ప్రస్తుత పరిస్థితుల్లో నేను ఏమీ మాట్లాడలేక పోతున్నానని, కార్యకర్తలు అర్థం చేసుకోవాలన్నారు. అయితే నన్ను అక్రమంగా కేసులో ఇరికించి ఆనందం పొందుతున్న కూటమి నాయకులు రాబోవు రోజుల్లో న్యాయపరంగా శిక్ష అనుభవిస్తారని అన్నారు.

## పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివని : ఎమ్మెల్యే

తడ, జూన్ 21 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేనాటి పరంధామారెడ్డి వర్ధంతి వేడుకలు ఆదివారం తడ పట్టణం నందు వారి అభిమానులు వారి కుమారులు తడ సొసైటీ చైర్మన్ వేనాటి శ్రీకాంత్ రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, తిరుపతి పార్లమెంటరీ మాజీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, స్వర్గీయ దివంగత నేత వేనాటి చిత్రపటానికి పూలమాలలు వేసి విపిఆర్ అమర్ రహే అంటూ ఘన నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ వేనాటి పరంధామారెడ్డి పార్టీకి అనేక సేవలందించారని వారు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి కామిరెడ్డి మురళి, మండల పార్టీ అధ్యక్షులు సెల్వం, వేనాటి జనార్దన్‌రెడ్డి, నీలకంఠం, జీవా, కె.వి.రెడ్డి, పళని, రామ్మూర్తి, గుణసుందరి, చిల్లకూరు తేజరెడ్డి, ఓడూరు రవీందర్‌రెడ్డి, రవి, రామకృష్ణ, స్వామినాథన్, రమేష్ విపిఆర్ అభిమానులు భారీగా సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చు : నెలవల



నాయుడుపేట, జూన్ 21 ప్రభాతవార్త: నిత్యం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం నాయుడుపేట పట్టణంలోని నారా యణ హై స్కూల్ ఆట స్థలంలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ నెలవ సుబ్రహ్మణ్యం దానికి ప్రజలతో కలిసి యోగాసనాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగస్వామ్యం కావాలన్నారు. ఆదివారం సూళ్లూరుపేట హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, ఈ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నాన బాల సుబ్బారావు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గోను బాబు, నాయుడుపేట పట్టణ సీఐ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, యువత, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని యోగా దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

## అంబేద్కర్ భవన నిర్మాణ సమస్యను పరిష్కరించండి

సూళ్లూరుపేట, జూన్ 21, ప్రభాతవార్త: సూళ్లూరుపేటలో గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారంగాన్ని సమస్యగా మిగిలిపోయిన అంబేద్కర్ భవన నిర్మాణ సమస్యను త్వరిత గతిన పరిష్కరించాలనిరాష్ట్ర మాల మహానాడు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవల దాస్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఆర్డిఓ కార్యాలయం పక్కన అంబేద్కర్ భవనం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించినప్పటికీ కొన్ని కారణాలతో భవన నిర్మాణం ఇప్పటికీ వాయిదా పడుతూనే వస్తుందన్నారు.గత సంవత్సరం ఈ సమస్య విషయమై స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ అవి ఆచరణలోకి రాలేదని తెలిపారు. ఎస్సీ నియోజకవర్గంలో అంబేద్కర్ భవనం నిర్మించుకునేందుకు సమస్యలు అడ్డు రావడం బాధాకరంగా ఉందన్నారు. అంబేద్కర్ భవనం నిర్మిస్తే పేదవారు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు అందులో వివాహ వేడుకలు ఇతర కార్యక్రమాలను జరుపుకునేందుకు వీలవుతుందని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని నేతలు, అధికారులు స్పందించి భవన నిర్మాణానికి చొరవ తీసుకోవాలని ఆవల దాస్ కోరారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు పురస్కారాలు



సూళ్లూరుపేట, జూన్ 21 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో ప్రతిభ చూపిన ఆర్యవైశ్య విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. వాసవి క్లబ్ జిల్లా రీజియన్ చైర్ పర్సన్ ఉప్పల సుబ్రహ్మణ్యేశ్వరిని సునీత చేతుల మీదగా ఈ పురస్కారాలు అందజేశారు. అలాగే వనిత క్లబ్‌లో నూతనంగా చేరిన సభ్యులకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు పంపిన చీరలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కాళంగి ప్రభాకర్, సాయిరాం, బాలకృష్ణ, సౌజన్య, గౌతమి, దుర్గి రమేష్, కళావతి, ఎం పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే అందరికీ ఆరోగ్యం : ఎంపీడీవో

బాలాయపల్లి, జూన్ 21 ప్రభాతవార్త: యోగా చేయడం వల్ల అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఎంపీడీవో నారాయణ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా యోగసనాలు విద్యార్థులు, అధికారులు చేశారు. ఈ అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకొని ఎంపీడీవో మాట్లాడుతూ యోగాతో మానసిక ఒత్తిడి దూరమై ప్రశాంతత, ఆర్యోగంగా ఉంటారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు యోగాకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేందుకు యోగ డే నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో తెలిపారు. పాఠశాల విద్యార్థులు యోగ పై మక్కువ చూపించాలని కోరారు. ఈ యోగ డేలో ఎంఈఓ బి.ప్రదీప్ కుమార్, హెచ్.ఎం.లు ఉష రాణి, లలిత శివ జ్యోతి, పంచాయతీ కార్యదర్శిలు లీలావతి, దయాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యోగ శక్తివంతమైనది:ఎంపీడీవో



వాకాడు, జూన్ 21 ప్రభాతవార్త: యోగ శక్తివంతమైందని, యోగ వలన అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఎంపీడీవో సాయిప్రసాద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన వాకాడులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల గ్రౌండ్ నందు యోగాంధ్ర అంతర్జాతీయ దినోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. యోగా కార్యక్రమంలో ఎంపీడీవో సాయి ప్రసాద్, టిడిపి మండల కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి కృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్, ఎంఈఓ నసీం అలి, ఏవో శ్రీనివాసులు, సారు డిప్యూటీ ఎంపీడీవో దేవానందం, వివిధ శాఖల అధికారులు, నిజాయితీ కార్యదర్శులు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని, వివిధ భంగిమలో ఆసనాలు చేశారు. మండల ప్రజలు అధికారులు యోగ కార్యక్రమం ద్వారా కలిగే ప్రయోజనాలు తెలుసుకోవాలన్నారు.

## శివయ్యసేవలో సినీనటి



శ్రీకాళహస్తి, జూన్ 21 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరుని సేవలో తమిళ సినీ నటి గౌరీ ప్రియ పాల్గొన్నారు. ఆదివారం సాయంత్రం రాహుకాల సమయంలో ఆమె పూజలు జరిపించుకున్నారు.వారికి ఆలయ సిబ్బంది సుదర్శనం రెడ్డి దర్శనానికి ఏర్పాట్లు చేసారు. పూజలు తరువాత ఆమెకు స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. ఆమె నటించిన'చెన్నై లవ్‌స్టోరి' విజయవంతం కావాలని పూజలు జరిపించుకున్నట్లు తెలిసింది.

## భద్రత నడుమ నీట్ రీ పరీక్ష ప్రశాంతం



తిరుపతి,జూన్ 21ప్రభాతవార్త: నీట్ పరీక్షల ఆదివారం జరగడంతో తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బ రాయుడు జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో చేపట్టిన బందో బస్తు చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, అభ్యర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అభ్యర్థులు వారి తల్లిదండ్రులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కేంద్రాల వద్ద ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించాలని, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించాలని సూచించారు. పరీక్షా సమయాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలని ఎస్పీ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, అభ్యర్థులకు అవసరమైన సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశించారు.

## మహాభారతంలో అలరించిన దుర్యోధన వధ



వెదురుకుప్పం, జూన్ 21 ప్రభాతవార్త : మండలంలోని చవటగుంట మహాభారతం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన దుర్యోధన వధ పలువురిని అలరించింది. మహాభారత ఇతిహాస గాథలో కురుక్షేత్ర సంగ్రామంలో శత సహోదరులను, సర్వసైన్యంను, బంధువులను, గురువులను అందరిని యుద్ధంలో పోగొట్టుకున్న దుర్యోధనుడు శమంతక మడుగులో దాక్కోవడం జరుగుతుంది. ఈ ఘటనను శ్రీవెంకటేశ్వర నాట్యకళామండలి కళాకారులు అద్భుంగా ప్రదర్శించి పలువురి ప్రశంసలు అందుకున్నారు. బలిజమొండి వెంగనపల్లెకు చెందిన ఈశ్వయ్య భీముడు పాత్ర,మారేపల్లెకు చెందిన దేవా దుర్యోధన పాత్రలు పోషించారు. చవటగుంట చెరువు నుంచి వైభవపేతంగా భీమ పాత్రిదారి దుర్యోధన పాత్రదారిని లాక్కుని రావడంలో వారు ప్రదర్శించిన విన్యాసం ఆకట్టుకుంది. మహాభారత ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్యోధన బొమ్మవద్దకు భీమ పాత్రదారి, దుర్యోధన పాత్రదారిని తీసుకువచ్చి పాటలు, పద్యాలు. చేలోక్తులు, ముష్టి యుద్ధం, గధ యుద్ధంతో అద్భుత ప్రదర్శన చేసి అందరికి సులభంగా అర్థమైయే రీతిలో దుర్యోధన వధ ఘటంను రక్తికట్టించారు. దుర్యోధన బొమ్మ మట్టి పిలకలు ఇంటిలో ఉంచుకోవడం వలన ధాన్యం, ధనం పెరుగుతాయని ప్రతీతి ఉండటంతో జనం పోటీపడ్డారు. దుర్యోధన వధ కార్యక్రమంకు ఉభయదాతలుగా మారేపల్లెకు చెందిన కసాయి సుబ్రమణ్యం విశాంత్రి కండెక్టర్ కుటుంబ సభ్యులు వ్యవహారించారు. తరువాత హరికథ భాగవాతారిణి గీతవాణి ధర్మరాజుల పట్టాభిషేకం కథను గానం చేశారు. పట్టాభిషేకం కార్యక్రమంకు మాజీ ధర్మకర్త పేట రామచంద్రారెడ్డి కుమార్తెలు నందకుమారి, గీతకుమారిలు వ్యవహారించారు. కాపుమొండివెంగనపల్లె గ్రామస్థులు అగ్నిగుండ ప్రవేశంకు కావలసిన సామాగ్రి సిద్ధం చేశారు. రాత్రి కాపుమొండివెంగనపల్లెకు చెందిన తిరుమల ఆచ్చారి భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పేట రాధాకృష్ణారెడ్డి, కార్యనిర్వహకులు ఆంజనేయులురెడ్డి, కృష్ణారెడ్డి, కొండారెడ్డి, రామయ్య, నరసింహారెడ్డి, జయరాం, ఆనందరెడ్డి, ప్రకాష్, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నివారణ పూజలకు గంటల కొద్ది నిరీక్షణ!



శ్రీకాళహస్తి, జూన్ 21 ప్రభాతవార్త: దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిట కిట లాడుతుంది. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి వచ్చిన భక్తులతో పట్టణం కిట కిట లాడింది. ఉదయం నుంచి భక్తుల తాకిడితో ఆలయంలో శివనామస్మరణతో పునీతమైంది. అయితే శివయ్య దర్శనం కోసం వచ్చిన భక్తులకు తిప్పలు తప్పటం లేదు. గేట్ల గందరగోళంతో తికమక పడుతున్నారు. ఎటు వెళ్ళాలో బయటకు ఎలా వెళ్ళాలో తెలియని స్థితి చోటు చేసుకుంది.అధికారులు అందించిన సమాచారం మేరకు 43వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం. రాహుకేతుదోష నివారణ పూజలు ఆరువేలు దాటింది. అలాగే ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు ఆరువేలు దాటారు. ఆలయానికిగణనీయంగా ఆదాయాలు వచ్చాయి.

**ఇఓ వ్యక్తిగత పర్యవేక్షణ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీని ముందుగానే గుర్తించిన ఆలయ ఇఓ బికె వెంకటేశులు సమీక్షించుకున్నారు. విమర్శలు,ఆరోపణలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం పొద్దుపొడవక ముందే ఆయన క్యూలైన్ల వద్ద దర్శనం ఇచ్చారు. సుమారు 8గంటల పాటు కంచుగడప వద్ద నిల్చోని క్రమబద్ధీకరించారు. రాష్ట్రంలో వరుస సెలవులు రావటం, తమిళనాడు ఎన్నికలు ముగియటం, సెలవులు పూర్తి కావటంతో శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది. ట్రస్టు బోర్డు వున్నా, ఒకరిద్దరు సభ్యులు వారి విఐపిల దర్శనాలకే పరిమితమౌతున్నారు. ఇక పర్యవేక్షించాల్సిన చైర్మెన్ న్యూనతను వదలిపెట్టలేదు. భక్తుల బాధలు మాకెందుకులే అన్నట్లు మారారు. ఇప్పటికైనా భక్తుల బాధలను పర్యవేక్షించాల్సిన బాధ్యతను గుర్తించాలి. ఆలయ సిబ్బంది సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్‌ఇన్స్‌పెక్టర్లు వెంకటస్వామి, హరియాదవ్, ఎస్‌పిఎస్ సిబ్బంది, సెక్యూటిరి సిబ్బంది సహకరించారు.

## మానసిక వత్తిడిని అధిగమించేది యోగ సాధన: ఇఓ



శ్రీకాళహస్తి, జూన్ 21 ప్రభాతవార్త: శారీరక మానసిక వత్తిడిని అధిగమించి ఆరోగ్యవంతుల్ని మందు ల్లేకుండా చేసేది యోగ అని శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓ బికె వెంకటేశు అన్నారు. ఆదివారం జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా భారీ ఎత్తున దేవాదాయ శాఖకు చెందిన ఉద్యోగులతో యోగా సాదన జరిపించారు.యోగా మాస్టర్ సుజాత 20రోజులుగా ప్రతి రోజూ ఉదయాన్నే బ్రహ్మగుడివద్ద సాధన చేయించారు. ఆలయ ఉద్యోగులతో పాటు అర్చకులను భాగస్వాముల్ని చేసారు.ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ 20 రోజుల పాటు ఉద్యోగులు క్రమం తప్పక హాజరై సాధన చేసారన్నారు.యోగకు సంబంధించి గ్రంధాల్లో పేర్కొన బడిందన్నారు. అంతేకాక భారత ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యోగాభ్యాసంపై ప్రత్యేక శిక్షణకు ఆదేశించారన్నారు. ఈ సాధనలో ఇఓతో పాటు ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ ప్రతి రోజూ పాల్గొన్నారు. ముగింపు సభలో చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్, సభ్యులు గుర్రప్పశెట్టి, ప్రత్యేకాహానితులు చాగణం శైలజ, సంబంధం గురుకుల్,ఆలయాధికారులు సిబ్బంది, నర్సింగ్ పాఠశాల విద్యార్థులతో పాటు ఆలయానికి వచ్చిన భక్తులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ మాట్లాడుతూ యోగ సాధన ద్వారా శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా జీవితంలో క్రమశిక్షణ, ఏకాగ్రత,ఆధ్యాత్మిక చైతన్యం అలవాటు అవుతాయన్నారు. 20రోజుల పాటు శిక్షణ ఇచ్చిన యోగ గురువు సుజాతకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

## దైనందిన జీవితంలో యోగా కీలకం

**-ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి**



తిరుపతి,జూన్ 21ప్రభాతవార్త: నేటి సమాజంలో మానవుని దైనందిన జీవితంలో యోగా ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఎస్పీడీసీఎల్ సిఎండి శివ శంకర్ లోతేటి తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రాధాన్యతనివ్వాలని, మానసిక ప్రశాంతత కోసం నిత్యం యోగా సాధన చేయాలని సూచించారు. నిత్యం యోగా చేయడం ద్వారా ఉద్యోగులు తమ విధుల నిర్వహణలో ఏకాగ్రతను మరింతగా పెంపొందించు కునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్ డి) సిహెచ్ రామచంద్రరావు, లా ఆఫీసర్ పిఎం జైకేష్ యాదవ్ లు వేసిన శీర్షాసనం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం. మురళి కుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె. జనార్ధన్ నాయుడు, జనరల్ మేనేజర్ పీవీ సుబ్బారావు, డిప్యూటీ జనరల్ మేనేజర్లు పి. సురేందర్, ఆర్.శ్రీధర్, యోగా శిక్షకులు బాలాజీ, ప్రదీప్,పిఆర్ఓ తోట మధుసూదన తదితరులు పాల్గొన్నారు.

## పూణే ఎమ్మెల్యే సునీల్ కాంబ్లీకి ఆత్మీయ స్వాగతం



తిరుపతి,జూన్ 21ప్రభాతవార్త: తిరుపతి బిజెపి జిల్లా కార్యాలయానికి విచ్చేసిన పూణే ఎమ్మెల్యే సునీల్ కాంబ్లీకి బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు గుండాల గోపీనాథ్ రెడ్డిస్వాగతం పలికారు. ఆదివారం సాయంత్రం ఆయన స్వాగతంలో బిజెపి నాయకులు లోక ప్రభాకర్ నాయుడు, అనిల్‌రెడ్డి, డాక్టర్ నరేష్, రెడ్డి బాబు, మల్లారప రవి ప్రసాద్, నరేంద్రరెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యంరెడ్డి, నాగార్జునరెడ్డి తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో వైద్య విద్యార్థులు



తిరుపతి హెల్త్, జూన్ 21 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీ తారకరామా స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు ఆధ్వర్యంలో వైద్య విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యోగాంధ్ర కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది వైద్య విద్యార్థిని, విద్యార్థులు, మరియు నర్సింగ్ విద్యార్థినిలు, యోగా సాధనలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, మాజీ రోటరీ అధ్యక్షులు విజయ చలపతిరావు ఆధ్వర్యంలోని కోరా ఇండస్ట్రీస్ సంస్థ విద్యార్థులకు ప్రత్యేక టీషర్టులను అందజేసి కార్యక్రమ విజయవంతానికి విశేష సహకారం అందించారు. కోరా ఇండస్ట్రీస్ అందించిన టీషర్టులతో విద్యార్థులు ఏకరూప దుస్తుల్లో పాల్గొనడం కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది. ఈ కార్యక్రమం యువతలో యోగా పట్ల అవగాహన పెంపొందించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడేలా విజయవంతంగా నిర్వహించబడింది అని కళాశాల అధ్యక్షులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి ఎస్ ఎన్ మూర్తి, సర్జరీ విభాగ ఆచార్యులు డాక్టర్ రోజా రమణి, జనరల్ మెడిసిన్ ఆచార్యులు డాక్టర్ తులసి రామ్, ఫిజియాలజీ విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ముబారక్, యుజి, పిజి వైద్య విద్యార్థిని, విద్యార్థులు, పద్మావతమ్మ గవర్నమెంట్ కళాశాల ప్రిన్సిపాల్ హిమగిరి, శ్రీలత, నర్సింగ్ విద్యార్థినిలు ఎస్వీ వైద్య కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శరవనన్, పిఆర్ఓ వీర కిరణ్ తదుతరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



రేణిగుంట జూన్ 21 ప్రభాతవార్త : రేణిగుంట మండలం గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధి పారిశ్రామిక వాడ కల్లూరు వెళ్లే మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదం నందు జి పాలెం పంచాయితీ పద్మా నగర్ కు చెందిన హేమంత్ (19) మృతి చెందడంతో పద్మా నగర్ లో విషాద ఛాయలు అలముకున్నాయి. పోలీసుల కథనం మేరకు పద్మానగర్‌కు చెందిన హేమంత్, తోటి ఉద్యోగి రోహిత్తో కలిసి ద్విచక్ర వాహనంలో టిఫిన్ చేసి తిరిగి కంపెనీకి వస్తుండగా ఆవు అడ్డం వచ్చింది. సడన్ బ్రేక్ వేయడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయింది. అదే సమయంలో ఆ మార్గంలో వస్తున్న లారీ అత్యంత వేగంగా హేమంత్ తలపై నుండి వెళ్ళింది. ఈ ప్రమాదంలో అతని తల నుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందాడు. అతనితో ప్రయాణిస్తున్న రోహిత్ స్వల్ప గాయాలతో బయలుపడ్డాడు. పోలీసులు సంఘటనా స్థలం వెళ్లి ప్రమాదం జరిగిన విధానాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి పంపారు. ఈ సంఘటనతో పద్మా నగర్‌లో విషాద ఛాయలు అలముకుని ఆ ప్రాంతవాసులు కన్నీరు పెట్టుకున్నారు.

# శ్రీకాళహస్తి డివిజన్

## సౌమ్యనాథ స్వామి సేవలో చైర్మెన్ . . .

శ్రీకాళహస్తి, జూన్ 21 ప్రభాత వార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం నందలూరు సౌమ్యనాథ స్వామి ఆలయాన్ని శ్రీ కాళహస్తి ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్,జనసేన పార్టీ రాష్ట అధికార ప్రతినిధి కీర్తన ఆదివారం దర్శించుకున్నారు. నందలూరు జనసేన నాయకులు కొట్టే శ్రీహరి అహ్వానం మేరకు వారు విచ్చేశారు.కూటమి నాయకులు భారీగా ఘన స్వాగతం పలికి శాలువలతొ సత్కరించి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎన్ డి ఏ కూటమి నాయకులు,స్థానికులతో కొట్టే సాయి ప్రసాద్ ,కీర్తనలు ముచ్చటించారు.అనంతరం రాయలసీమలోని ప్రముఖ పుణ్య క్షేత్రం అయిన నందలూరు శ్రీ సౌమ్యనాథస్వామిఆలయ మర్యదలతో అర్చకులు,ఆలయ ఈవో దిలిప్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.దర్శనం అనంతరం ఆలయ వేద పడింతులతో ఆశ్వీరచనం అందించారు.ఆనంతరం శ్రీ సౌమ్యనాథ స్వామి అన్నదాన సత్రంను సందర్శించి విరాళం అందించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాజీ ఆర్టీసీ జోనల్ చైర్మన్ యెద్దల సుబ్బరాయుడు,మాజీ ఎంపీపీ పల్లె సుబ్రమణ్యం, హైస్కూల్ చైర్మన్ ఉపేంద్ర, ఉప్పుశెట్టి సుధీర్,మాజీ సర్పంచ్లు జంబుసూర్యనారయణ, మోడపోతుల రాము,గంగధర్,జిగిలి ఓబులేస్,హిమగిరి,రెడ్డేయ్య,బాలజి,కొట్టే రాఘవ,హోటల్ శివ,పర్న రామయ్య,డాల,మొహన్,మస్తాన్ రాయల్,మాజీ ఎంపీటీసీ సుబ్రమణ్యం,అబ్బిగారి గోపాల్,రత్నం,పవన్ కుమార్,రాయచోటి చిరంజీవి యువత అధ్యక్షులు జయారం,అనంగి హరి చంద్ర,బాల,కొట్టే నాగేంద్ర,సురేంద్ర,మల్లి, ప్రతాప్,సురేషవర్మ,శివ,సునిల్,సుధకర్,కొట్టే ప్రదీప్,కొట్టే హరి, తోట సుబ్బయ్య,బద్రి, స్థానికులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## యు.పి మాజీ మంత్రిచే దోష నివారణ పూజలు

శ్రీకాళహస్తి,జూన్ 21 ప్రభాతవార్త



ఉత్తరప్రదేశ్ మాజీ క్యాబినెట్ మంత్రి సతీష్ చంద్ర మిశ్రా కుటుంబసభ్యులతో శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను జరిపించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి బికె వెంకటేశులు, ప్రోటోకాల్ ఎఇఒ లోకేష్‌బాబు, ఎపిఆర్ఒ రవిలు వేదపండితులతో ప్రత్యేకంగా ఆహ్వానించారు. మిశ్రా ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని ఆలయ ఇఒ వెంకటేశును కోరారు.ఆయన వెంటనే సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులతో ఏర్పాటు చేసారు.పూజల అనంతరం వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం నిర్వహించారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలతో పాటు స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను ఇఒ వెంకటేశు అందించారు.ఏర్పాట్లును ఆలయ పరనయవేక్షకులు నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి లైజనింగ్ అధికారి ఎస్‌వి మధుసూధన్‌రాజు పర్యవేక్షించారు.

## ఆర్యవైశ్య రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు

శ్రీకాళహస్తి,జూన్ 21 ప్రభాతవార్త



రాష్ట్ర ఆర్యవైశ్యమహాసభ అధ్యక్షులు వాసవి నిత్యాన్నదాన సత్రాల సముదాయం ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య జన్మదిన సంబరాలను ఆదివారం ఘనంగా నిర్వ హించారు.ఈనేపధ్యంలో ఆదివారం ఆయన శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని సేవలో పాల్గొన్నారు. ఆయన జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తికి చెందిన ధర్మకర్తల మండలి సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టి సారధ్యంలో జన్మదిన సంబరాలు ఏర్పాటు చేసారు. అతిది గృహంలో ఆయన్ను ఆర్యవైశ్యులు సత్కరించారు.సత్కరించిన వారిలో జూలుగంటి మురళి, సతీష్, చీరాల రమేష్, మోహన్, స్వరూప్ మరి కొందరు యువకులు కలసి ఆయన్ను దుశ్శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**చల్లపాలెం బీసీ కాలనీ వద్ద 6 మంది అరెస్ట్ . నగదు స్వాధీనం, కేసు నమోదు**

శ్రీకాళహస్తి రూరల్ జూన్ 21 ప్రభతవార్త

శ్రీకాళహస్తి రూరల్ మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. శ్రీకాళహస్తి రూరల్ సిఐ ఇబ్రహీం అందించిన సమాచారంమేరకు ఆదివారం పోలీసులు చల్లపాలెం బీసీ కాలనీకిపడమర వైపున ఉన్న బహిరంగ ప్రదేశంలో పేకాట శిబిరాలపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 6 మంది ని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 11,000/ నగదునుస్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ ఇబ్రహీం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో పేకాట, వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు వ్యసనాలకు దూరంగా ఉండాలని శ్రీకాళహస్తి రూరల్ పోలీసులు హెచ్చరించారు. ఇటువంటి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## ఎమ్మెల్యేని కలసిన ఎగువ తిరుమలకుప్పం గ్రామ ప్రజలు

పుత్తూరు రూరల్, జూన్ 21 ప్రభాతవార్త:



పుత్తూరు మండలం ఎగువ తిరుమలకుప్పం గ్రామంలో శ్రీకృష్ణ మందిరం నిర్మాణానికి టీటీడీ శ్రీవాణి ట్రస్టు ద్వారా నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ గ్రామస్తులు ఆదివారం కలసి వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఆలయ నిర్మాణానికి ట్రస్టు ఏర్పాటు చేసుకున్నామని, రూ.30 లక్షల వరకు ఖర్చవుతుందని టీటీడీ ద్వారా నిధులు మంజూరు చేయిస్తే నిర్మాణం పూర్తి చేసుకుంటామని కోరామన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి దేవాదాయశాఖ అధికారులకు లేఖ రాశారన్నారు.

## యోగాతో సత్ఫలితాలు : థామస్

కేవీబీ పురం, జూన్ 21 ప్రభాతవార్త:



ప్రపంచ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళత్తూరు గ్రామసచివాలయం ప్రాంగణంలో యోగా ప్రదర్శన కార్యక్రమాన్ని ఆదివారం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు థామస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, యువత మాధక ద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు యోగా దోహదపడుతుందని అన్నారు. పంచాయతీ సెక్రటరీ పవన్,సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని యోగా అసనాలు వేశారు. అనంతరం పాల్గొన్న వారికి చిరుతిళ్లు పంపిణీ చేశారు.

## అంకమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

పుత్తూరు రూరల్, జూన్ 21 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణం గేటు పుత్తూరు వీవర్స్ కాలనీలో వెలసిన గ్రామదేవత శ్రీ అంకాళపరమేశ్వరి అమ్మ వారి తిరుణాళ్ల సందర్భంగా నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అమ్మవారికి విశేష పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు మంగళవాయిద్యాలు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం టీడీపీ నాయకులు పూలమాలలు వేసి శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శుకబ్రహ్మాశ్రమంలో జాతీయ యోగదినోత్సవం







**శుక బ్రహ్మాశ్రమంలో యోగ సాధన, గురువారెడ్డి సారధ్యంలో యోగా చేస్తున్న దృశ్యం, చైతన్య పాఠశాలలో యోగా చేస్తున్న దృశ్యం**

తొట్టంబేడు,ఏర్పేడు, జూన్ 21 ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం శుక బ్రహ్మాశ్రమ ప్రాంగణంలో యోగా మహోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమాలు పీఠాధిపతులు విద్యాస్వరూపానందగిరి స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాలకు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, మాజీ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు చంద్రప్ప, న్యాయవాదులు రాజేశ్వరరావు, రమేష్ బాబులు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యాస్వరూపానందగిరి స్వామి మాట్లాడుతూ..యోగః కర్మసు కౌశలమ్‌ఖి భగవద్గీత శ్లోకం చాలా అద్భుతమైనది. "యోగం భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరం. యోగం అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు శరీరం, మనస్సు, ఆత్మ మధ్య సమన్వయాన్ని కల్పించే సంపూర్ణ జీవన విధానం. ప్రతిరోజూ కొద్ది నిమిషాలు యోగ సాధన చేస్తే ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతాయి. ఈ రోజుల్లో మారుతున్న జీవనశైలి, ఒత్తిడి, అనారోగ్య సమస్యల నుంచి బయటపడేందుకు యోగం ఒక అద్భుతమైన మార్గం. అందుకే ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాన్ని భాగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు కోలా ఆనంద్ మాట్లాడుతూ... దేశ ప్రధాని నరేంద్ర మోడీ యొక్క ధ్యేయం...యోగా చేయండి... ఆరోగ్యంగా ఉండండి అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేరవేద్దాం. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగమే బలమైన పునాది అని ఆయన అన్నారు.

**గ్రంథాలయాల చైర్మన్ ఆధ్వర్యంలో...**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏర్పేడు మండలం బండారుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలనందు నిర్వహించిన యోగాంధ్ర-2026 కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నెల్లూరు అర్బన్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రెడ్డివారి గురువారెడ్డి .యువత, విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులతో కలిసి యోగాసనాల సాధన చేశారు.చైర్మన్ గురువారెడ్డి మాట్లాడుతూ యోగా శారీరక-మానసిక ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మిక సమతుల్యతను అందించే జీవన విధానం. యోగాంధ్ర స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ చెంచు రెడ్డి ,గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్,బూత్ కమిటీ కన్వీనర్లు శంకర్ రెడ్డి,భక్తి రెడ్డి,మీనా కుమార్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

**శ్రీకాళహస్తి కోర్ట్ ఆవరణలో...**

అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా శ్రీకాళహస్తి కోర్టు ప్రాంగణం నందు న్యాయవాదులు కోర్టు సిబ్బందితో యోగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మధుసూదన్, ముని ప్రసాద్ గుమ్మల రాజేశ్వరరావు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**చైతన్య పాఠశాల విద్యార్థుల యోగాసనాల ప్రదర్శన**

శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగాసనాలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎ.రూపాదేవి మాట్లాడుతూ యోగా సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది.క్రమం తప్పకుండా యోగాను అభ్యసించడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయన్నారు. .ఎ.జి.ఎం సురేష్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా ప్రతిరోజు ఆరోగ్యం.యోగాతో ఒత్తిడికి దూరంగా, ఆనందానికి దగ్గరగా ఉండొచ్చుఅన్నారు. పాఠశాల డీన్ త్రివేణి, ఇన్‌ఛార్జులు వంశీ, శ్రీహరి, కల్పన, వాసంతి, పి.ఈ.టి మేఘన లు పాల్గొన్నారు.

**భాష్యం పాఠశాలలో...**

శ్రీకాళహస్తి లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం అత్యంత యోగా నిపుణుల మార్గదర్శకత్వంలో వివిధ యోగాసనాలు, ప్రాణాయామం మరియు ధ్యాన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయని భాష్యం ప్రిన్సిపాల్ సిహెచ్ మహేష్ అన్నారు ఈ కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేసిన ప్రతి విద్యార్థికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు సిబ్బందికి మా హృదయపూర్వక ధన్యవాదాలు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్యవంతమైన కార్యక్రమాలలో అందరూ పాల్గొని యోగా సాధనను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని కోరుకుంటున్నామన్నారు.

## ఉన్నత విద్యాసంస్థల్లో యోగా దినోత్సవం

శ్రీకాళహస్తి,జూన్ 21 ప్రభాతవార్త




జాతీయ యోగా దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వ ఉన్నత విద్యాసంస్థల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఏర్పేడు సమీపంలో వెలసిన ఐఐటి,ఐసర్ విద్యాసంస్థల్లో అధ్యాపకులు, నిర్వాహకులు, విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారు.ఐసర్‌లో నిర్వహించినయోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు యోగ చేయటం వల్ల కల్గే ప్రయోజనాలను వివరించారు.స్పోర్ట్స్ ఆరేనాలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలు ఎంతో ప్రయోజనకరంగా సాగాయి. అంతేకాక ఇక్కడ విద్యార్థులచే చక్కగా సాధన చేయించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ భట్టాచార్య, రిజిస్ట్రార్ ఇంద్రప్రీత్ సింగ్ కోహ్లి పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతిరోజూ విద్యార్థులు సాధన చేస్తే రోజంతా ఫ్రష్‌గా ఉంటారని అంతేకాక వత్తిడిని అధిగమిస్తారని వివరించారు.

**ఐఐటిలో . . .**

తిరుపతి ఐఐటిలో ఆదివారం జాతీయ యోగా దినోత్సవాన్ని డైరెక్టర్ ప్రొఫేసర్ సత్యనారాయణ సారథ్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణతో కొంత సమయం మన ఆరోగ్య పరిరక్షణకు అవకాశం కల్పించుకోవాలన్నారు. పైసా పెట్టుబడిలేకుండా మందులతో సంబంధం లేకుండా మన ఆరోగ్యాన్ని పరిరక్షించుకొనుటకు సరైన సాధనం యోగ సాధన అన్నారు. ప్రతి రోజూ ఉదయం కొంత సమయం యోగాకు కేటాయిస్తే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చునన్నారు.ఐఐటిలో విద్యార్థులో ఎంతో శ్రద్ధగా ఆచరించటం తనకు సంతోషంగా ఉందన్నారు.



## అమెరికా ప్రత్యేక ప్రతినిధి సన్మానం..

శ్రీకాళహస్తి జూన్ 21 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన మిరియాల శ్రీనివాసుల్ని జనసేన నాయకులు దండి నరేంద్ర ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఐలు , అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించి ఎం ఎస్ ఎం ఈ రంగాన్ని బలోపేతం చేయడం, 500 కంపెనీలను ఐపీఓ దిశగా తీసుకెళ్లే లక్షంను ఆయన వివరించడం కార్యాచరణ ప్రణాళికలు ఎంతో ఆకట్టుకుంద న్నారు . జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి, ఉద్యమి 2026లో 21.5 లక్షల సభ్యత్వాల విజయానికి మిరియాల శ్రీనివాస్ నాయకత్వంలో ఐటీ టీమ్ కృషి ప్రశంసనీయమన్నారు.

## విజయవంతంగా యోగా దినోత్సవం

బుచ్చినాయుడు కండ్రిగ, జూన్ 21 ప్రభాతవార్త



జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏకలవ్య గురు కుల పాఠశాలలో యోగా శిక్షణ కార్యక్రమం మండల అభివృద్ధి అధికారి వెంకట రత్నమ్మ ఆధ్వర్యం లో విజయవంతంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎం. సుధాకర్ నాయుడు, ఎంఈఓలు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, యోగా గురువు సురేష్ నాయుడు, లోకా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొని విద్యార్థులకు యోగా అభ్యాసం చేయించారు.బుచ్చినాయుడు కండ్రిగ ఉన్నత పాఠశాలనందు యోగా ఉపాయద్యాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ వెంకటరత్నమ్మ యోగా భారతదేశానికి వేల ఏళ్ల నాటి అమూల్య వారసత్వమని, పతంజలి మహర్షి బోధనల ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రాచుర్యం పొందిందని తెలిపారు. యోగా.. మనిషి శారీరక దృఢత్వాన్ని, మానసిక ప్రశాంతతను మరియు ఆధ్యాత్మిక సమతుల్యతను కాపాడుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మండల స్థాయి అధికారులు, విద్యార్థులు, పలువురు పాల్గొన్నారు.

## నేడు ఎంపీ మద్దెల గురుమూర్తి జన్మదిన వేడుకలు

బుచ్చినాయుడు కండ్రిగ జూన్ 21 ప్రభాతవార్త

తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి జన్మదిన పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని వై. స్. ర్. సి. పి పార్టీ కార్యాలయం నందు ఉదయం 10 గంటలకు జరుగు జన్మదిన వేడుకలుకు అందురు పాల్గొని విజయవంతం చేయాలని వైస్సార్సీపీ పార్టీమండల అధ్యక్షుడు కె. మణి నాయుడు పిలుపునిచ్చారు .ఈ సత్యవేడు ఇంచార్జ్ నూకతోటి రాజేష్, మండల సీనియర్ నాయకులు, యువకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని అన్నదాన కార్యక్రమం,మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## మానవ హక్కులపై అవగాహన సదస్సు

శ్రీకాళహస్తి జూన్ 21 ప్రభాతవార్త



తిరుపతి జిల్లా కరకంబాడిలోని ..జం జం రెస్టారెంట్లో నేషనల్ కన్స్యూమర్ రైట్స్ అండ్ యాంటీ క్రైమ్ బ్యూరో,వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో మానవ హక్కులు, వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో డబ్ల్యూ హెచ్ ఆర్ సి ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గొని మానవ హక్కులు, చట్టాలు, వినియోగదారుల హక్కులపై విస్తృతంగా అవగాహన కల్పించారు.తిరుపతి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వి.మానసవీణ మాట్లాడుతూ ప్రతి మానవుడు వారి యొక్క హక్కులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి. ప్రతి ఒక్కరూ వారి హక్కులను కాపాడుకుంటూ సమాజంలో గౌరవంగా ఎదగాలి. ఇతరుల హక్కులను కాలరాసే వారిపై గళం ఎత్తడానికి, అవసరమైతే న్యాయపరంగా పోరాడడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాంఖిఖి అని తెలియజేశారు. సయ్యద్ జుల్ఫికర్.. ఆంధ్ర రాష్ట్ర మైనారిటీ విభాగం అధ్యక్షుడు,షేక్ షహన్వా.. ఆంధ్ర రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వరరావు,ఆంధ్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,నజీర్ ఖాన్ ఆంధ్ర రాష్ట్ర యాంటీ కరప్షన్ సెల్ ఉపాధ్యక్షుడు,షేక్ మహమ్మద్ అబ్దుల్ కలాం తిరుపతి జిల్లా అధ్యక్షుడువి. మానసవీణ తిరుపతి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు,శివ విష్ణు కుమార్.. శ్రీకాళహస్తి సిటీ అధ్యక్షుడు రాష్ట్ర నలుమూలల నుంచి సంస్థ సభ్యులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా...

తొట్టంబేడు జూన్ 21 ప్రభాతవార్త



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం తొట్టంబేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం లో ఎంపీడీవో సురేంద్రనాథ్ పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులు స్థానిక ప్రజలతో కలిసి సాధన చేసారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అపూర్వమైన జీవన విధానమని పేర్కొన్నారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, శారీరక శ్రమ తగ్గడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో యోగా శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించే సమగ్ర సాధనగా నిలుస్తోందని తెలిపారు.వయస్సు పెరిగే కొద్దీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, శరీరాన్ని చురుకుగా ఉంచుకోవడం, మానసిక ప్రశాంతతను సాధించడం జీవన నాణ్యతను మెరుగుపరచుకోవడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ముఖ్యంగా వృద్ధులు క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం ద్వారా రక్తపోటు, మధుమేహం, కీళ్ల నొప్పులు వంటి సమస్యలను నియంత్రించుకోవడంతో పాటు మాన సిక ఉల్లాసాన్ని కూడా పొందవచ్చని తెలిపారు. అలాగే విద్యార్థులు చిన్న వయస్సు నుంచే యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్ సత్యం , పంచాయతీ అభివృద్ధి అధికారి హరిప్రియ గారు, స్వర్ణ గ్రామం సిబ్బంది, సింగిల్ విండో చైర్మన్, స్థానిక నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

**చియ్యవరంలో...**

ఒకే భూమి, ఒకే ఆరోగ్యం కోసం యోగా దేవేంద్ర పెరిమిడి అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా ఆదర్శ ప్రాథమిక పాఠశాల చియ్యవరం నందు విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర పెరిమిడి పాల్గొని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణను పర్యావరణ సమతుల్యతను పెంపొందించడంలో యోగాకు ఉన్న ప్రాముఖ్యతను గూర్చి వివరిస్తూ ఒకే భూమి ,ఒకే ఆరోగ్యం కోసమే యోగ అని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు చేత 12 సూర్య నమస్కారాలు, యోగ ఆసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ,సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

**కాసరంలో...**

మండలంలోని కాసరం గ్రామంలో, యోగాంధ్రా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో, కాసరం పాఠశాలఉపాధ్యాయులు,సచివాలయం సిబ్బంది, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు యూనిట్ ఇంచార్జ్ చింతపట్ల భాస్కర్ నాయుడు , యూనిట్ కో కన్వీనర్ చెన్నురాఘవులు యాదవ్,బూత్ కన్వీనర్, బింగి బాలాజీ,సంద్ర మహేష్ నాయుడు ఎం మణి , దశరథయ్య, భౌర్ర,రామకృష్ణ, యోగాంధ్రా కార్యక్రమంలో పాల్గొన్నారు

## అండర్ 19 బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

శ్రీకాళహస్తి జూన్ 21 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్ పి బి ఎస్ జెడ్పి బాయ్స్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఆదివారం శ్రీకాళహస్తి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించారు. సీనియర్ క్రీడాకారుల ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మండలాల స్థాయి అండర్ 19 సంవత్సరాల క్రీడాకారుల టోర్నమెంట్ ఏర్పాటు చేసారు.శ్రీకాళహస్తి బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమాలకు రాష్ట్రబిజెపి ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌కుమార్ హాజరయ్యారు..ఈ టోర్నమెంట్లో తొట్టంబేడు, కేవీబి పురం, నగరి, బి.ఎన్ కండ్రిగ,వెదురు కుప్పం, శ్రీకాళహస్తి మండలం మండలాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో క్రీడాకారులకు కొదవ లేదని వారిని ప్రోత్సహించుటకు ప్రైవేటు ఆర్గనేజేషన్స్ చొరవ అభినందనీయం అన్నారు. ఇలాంటి టోర్నమెంట్లను ప్రతినెల నిర్వహించి బాల్ బ్యాడ్మింటన్ క్రీడాభివృద్ధికి దోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగమల్లి ముని కృష్ణ, వన్నేటి చంద్ర.గోపి, చెంచు రత్నం, సుబ్బు,సాలాపక్షి నరేష్, జంగం గంగాధరం, పురుషోత్తం, సుధాకర్, రవి యువరాజ్ పాల్గొన్నారు.

## ఉచితంగా విద్యా సామాగ్రి పంపిణీ

తొట్టంబేడు జూన్ 21 ప్రభాతవార్త



తొట్టంబేడు మండలం కల్లిపూడి మాడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేఎంవి కృష్ణయ్య అధ్యక్షతన ఆదివారం ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. వక్తలు మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా విద్యా దానం, సేవా దృక్పథానికి కల్లిపూడి విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పుడూ సదారుణపడి ఉంటారని చెబుతూ, పిల్లలందరూ నోటు పుస్తకాలను,విద్యా సామాగ్రిని సక్రమంగా వినియోగించుకొని మంచి విద్యావంతులై కుటుంబము గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచిస్తూ దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయులు డి.పుష్పలత, ఓ.విజయకుమార్, ఏ.దినకర్‌రావు, ఎస్.జనార్దన్ అంగన్వాడీకార్యకర్త కె.పద్మ పాల్గొన్నారు.

## రాహుకేతు పూజలు జరిపించుకున్న మహారాష్ట్ర ప్రతినిధి

శ్రీకాళహస్తి,జూన్ 21 ప్రభాతవార్త

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల్లో ఆదివారం మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వినీతవైద్ సింఘాల్ కుటుంబసభ్యులతో కలసి దర్శించుకున్నారు.ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలను జరిపించుకున్నారు. వారికి ప్రోటోకాల్ ఎఇఒ లోకేష్ ఎపిఆర్ఒ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు.సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద పూజలు జరిపించి స్వామి అమ్మవార్ల అంత రాలయ దర్శనం ఏర్పాటు చేసారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.